తేదీ: 18/05/2018

**సౌత్ ఇండియన్ బ్యాంకు పై భారతీయ రిజర్వు బ్యాంకు జరిమానా విధింపు**

భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్.బి.ఐ) ద్వారా 'ఆదాయం గుర్తింపు మరియు ఆస్తి వర్గీకరణ' (IRAC), 'మీ వినియోగదారుని తెలుసుకోండి' (KYC), ట్రెజరీ కార్యకలాపాలు మరియు ఆదేశాల పాలన లోపాలు కోసం జారీ చేసిన నిబంధనలు / ఆదేశాలు పాటించనందుకు, భారతీయ రిజర్వు బ్యాంకు, సౌత్ ఇండియన్ బ్యాంకు లిమిటెడ్ పై మే 14, 2018 నాటి ఆదేశం ప్రకారం, రూ.50 మిలియన్ జరిమానా విధించింది. ఈ జరిమానా బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 లోని సెక్షన్ 47A(1)(c) తో కలిపి, సెక్షన్ 46(4)(i) లోని అధికారాలను వినియోగించుకొని, పైన ఉదహరించిన భారతీయ రిజర్వు బ్యాంకు మార్గదర్శకాలను/ఆదేశాలను ఉల్లంఘించినందుకు విధించడం జరిగింది.

ఈ చర్య, మార్గదర్శకాలను/ఆదేశాలను బ్యాంకు పాటించనందుకు మాత్రమే తప్ప, వినియోగదారుల ఏ లావాదేవీ లేదా ఒప్పందం యొక్క చెల్లుబాటు మీద ప్రభావం కలిగి ఉండదు.

**జోస్ J. కట్టూర్**

**పత్రికా ప్రకటన: 2017-2018/3038**

చీఫ్ జనరల్ మేనేజర్